పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు

## అన్న ప్రసాద పథకానికి రూ.44 లక్షలు



**తిరుమల పెన్ పవర్ ఏప్రిల్ 20 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని తరిగొండ వెంగ మాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఒక రోజు అన్న ప్రసాద వితరణకు భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ రూ.44 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి దాతతో కలిసి అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు అన్న ప్రసాదాలను స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులందరూ రుచి, నాణ్యత అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, అన్నప్రసాదాల ప్రత్యేక అధికారి శాస్త్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గోశాలను సందర్శించిన... జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 20 :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దన్న ఇస్కాన్ గోశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సందర్శించారు. ఆదివారం ఇస్కాన్ గోశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ గోవులకు పచ్చ గడ్డి, అరటిపండ్లు, బెల్లంను స్వయంగా తినిపించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఎన్ని ఆవులు ఉన్నాయి, గోశాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో గోశాల ఉంది, గోవులన్నీ బలంగా ఉన్నాయా, రోజు ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం వాటికి ఇవ్వడానికి గడ్డికి ఇబ్బంది లేదా, తదితర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జిని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇస్కాన్ గోశాలలో 440 ఆవులు ఉన్నాయని, 2.70 ఎకరాలలో గోశాల ఉందని, గడ్డికి ఇబ్బంది లేదని, ఇతర వివరాలను ఇస్కాన్ గోశాల ఇంచార్జి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోవుల సంరక్షణ బాగా చేయాలన్నారు. అనంతరం గోశాలలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు జిల్లా కలెక్టర్‌కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గోశాలకు అవసరమైన అదనపు భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ ని ఇస్కాన్ గోశాల ఇంచార్జి కోరారు. నగరంలో పశువులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అక్కడ తీసుకెళ్లి సంరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, తహసీల్దార్‌లు పుణ్యవతి, మోహన్ రావు, పశుసంవర్ధక శాఖ ఏడి రత్నకుమార్, ఇస్కాన్ గోశాల ఇంచార్జి దామోదర్ గౌరంగ దాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





**పెన్ పవర్ బనగానపల్లె ఏప్రిల్ 20 :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బనగానపల్లెలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్లో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, అభిమానుల సమక్షంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి, ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏరియా ఆస్పత్రిలోని మహిళల వార్డులో పండ్లును మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి బాలింతలను అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల విధ్వంస పాలనతో అనాథగా మారిన రాష్ట్రాన్ని, కూటమి ప్రభుత్వంలో తిరిగి గాడిలో పెట్టిన చంద్రబాబు పాలనను యావత్ దేశం చూస్తోందని మంత్రి జనార్ధన్ రెడ్డి

తరువాయి 5లో..



## నారాయణగిరి షెడ్లలో అదనపు ఈవో తణిఖీలు





**తిరుమల పెన్ పవర్ ఏప్రిల్ 20 :** తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో శ్రీవారి దర్శనానికి దాదాపు 20 గంటల సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో నారాయణగిరి షెడ్ల వద్ద టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదివారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. క్యూలైన్లలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులు ఇబ్బంది పడకుండా నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, హరీంద్రనాథ్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట : చైర్మన్ బాబురావు




**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 20 :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట అవకాశం కల్పించిందని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర (వామ్) చైర్మన్ ఉర బాబురావు, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బేగంపేట మంజీరా హాలులో ఏర్పాటుచేసిన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మార్కెట్ యాడ్ కమిటీ చైర్మన్గా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంబటి సతీష్ సతీమణి అంబటి అరుణశ్రీ ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఊర బాబురావు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేయడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా మహిళలకు రాష్ట్రంలో ప్రాధాన్యత ఇస్తూ ధర్మవరంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ అంబటి అరుణశ్రీకు స్థానాన్ని ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఈ అభినందన సభకు విచ్చేసిన తెలంగాణ ప్రముఖులందరూ కూడా దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వాం బ్రేక్ ఫాస్ట్ టీం ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర రావుతో పాటు కూడా అంబటి సతీష్ లు అంబటి అరుణశ్రీని ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. తదుపరి దంపతులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభివృద్ధి బాటలో ప్రస్తుతం దేశంలో నడుస్తోందని, బిజెపి పార్టీ కార్యకర్తలకు, నమ్ముకున్న అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడూ న్యాయం చేస్తుందని వారు తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తానని అంబటి అరుణశ్రీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు

అన్నదానం, కేక్ కటింగ్‌తో పాటు సేవాకార్యక్రమాలు చేపట్టిన తెలుగు తమ్ముళ్ళు





**పలమనేరు ఏప్రిల్ 20, (పెన్ పవర్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు చంద్రబాబు జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలమనేరు ఏరియా ఆసుపత్రి లోని రోగులకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో పండ్లు రొట్టెలు పాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని టవర్ క్లాక్ వద్దనున్న క్యాంటీన్ ఎదుట భారీ కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వి బాలాజీ, గంగవరం మండలం పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, పలమనేరు రూరల్ పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, కార్యదర్శి గణేశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కౌన్సిలర్ కిరణ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు ప్రమీల మరియు స్వాతి లు చంద్రబాబు సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర కీలకమైందని ఆయన నిండు నూరేళ్లు హాయిగా సుఖ సంతోషాలతో రాణించాలని ఆయన అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మరియు గంగవరం మండల నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్, చిన్ని, బి.ఆర్.సి.కుమార్, బెజవాడ భరత్, మదన్, లోకేష్ ఆచారి, రాము అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి

అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి : పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య






**కర్నూలు, పెన్ పవర్ ఏప్రిల్ 20 :** అన్ని ముఖ్యమైన ప్రదేశాలలో అగ్ని ప్రమాదాల నివారణ గురించి పూర్తి అవగాహన కల్పించాలని పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అధికారులను కోరారు. ఆదివారం ఉదయం కర్నూలు ఏ-క్యాంపు అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ జనసంద్రంతో ఉండే అపార్ట్మెంట్లు , సినిమా హాల ,ఆసుపత్రులు , షాపింగ్ కాంప్లెక్స్ లు , పాఠశాలలు, పరిశ్రమలు, పెట్రోల్ పంపులు మొదలగు ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా మరియు జరిగితే ఆస్తి , ప్రాణ నష్టాలు జరగకుండా తీసుకొనవలసిన చర్యలు అక్కడ ఉన్నవారికి విపులంగా తెలియజేయాలని అగ్నిమాపక అధికారులను కోరారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు చిన్నప్పటినుండే అగ్ని ప్రమాదాల సమయంలో చేయవలసిన ఫోన్ నెంబర్ 101 గురించి అవగాహన కల్పించాలని కోరారు. అభివృద్ధి చెందిన దేశమైన సింగపూర్ నగరంలో కూడా అగ్ని ప్రమాదాలు జరగటం మరియు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కుమారుడు అందులో ఉండి చిన్న ఆరోగ్య సమస్యతో క్షేమంగా బయట పడటం మనం గమనించాం. అలాగే రాయలసీమలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు మా ఫ్యాక్టరీల లో జరుగుతూ ఉంటాయి. కానీ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా మా సిబ్బందికి అన్ని విధాల శిక్షణ, అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక కార్యాలయాలకు అవసరమైన పరికరాలు , సదుపాయాలు నా దృష్టికి తీసుకొని వస్తే వాటి కొరకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఆ మేరకు వసతులు కల్పించడానికి మంత్రిగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి, జాయింట్ కలెక్టర్ అగ్ని ప్రమాద నియంత్రణలకు వాడే పరికరాలను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. వారు చేసిన ఆయిల్ ఫైర్, గ్యాస్ సిలిండర్ ఫైర్, రెస్క్యూ ఆపరేషన్, వివిధ వాటర్ గన్స్ విన్యాసాలను తిలకించి వారిని అభినందించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సిబ్బందికి జరిగిన 5 పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య మాట్లాడుతూ అగ్నిమాపక దళం ప్రాధాన్యత చాలా ముఖ్యమైనదని అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు వచ్చినప్పుడు వీరు ముందుండి మన ప్రాణాలు, ఆస్తులు కాపాడుతారని తెలిపారు. వీరి సేవలు వెలకట్టలేనివని తెలిపారు. జోన్ - 4 రీజినల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...1944 సంవత్సరం బాంబే డాక్ యార్డులో జరిగిన అగ్ని ప్రమాదాన్ని పురస్కరించుకొని 1966 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అగ్ని ప్రమాద నివారణ వారోత్సవాలు జరపాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. కావున అన్ని ప్రాంతాలలో



అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం గురించి తెలపడం జరుగుతూ ఉంటుందని తెలియజేశారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదము జరిగినప్పుడు దానికి కారణమైన ఒక్కొక్క అంశాన్ని నివారించుకుంటూ ప్రమాద తీవ్రతను అరికట్టాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం అనుపమ మాట్లాడుతూ దేశ సరిహద్దులో దేశాన్ని సైనికులు ఏ విధంగా కాపాడుతారో అగ్నిమాపక దళం కూడా మన ప్రాణాలు, ఆస్తులను కాపాడుతారని తెలిపారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ తను గానం చేసిన ఫోన్ నంబర్ 101 పాటను పాడి ఆహుతూలను అలరించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల లో మంత్రి టి. జి .భరత్ చివరగా మంత్రి మాట్లాడుతూ ఈ రోజు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి 75వ జన్మదినము. ఈ సందర్భంగా ఆయనకు ఈ వేదిక ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాను అన్నారు. ముఖ్యమంత్రి విజనరీ లీడర్ , ఆయన దగ్గర మంత్రిగా పనిచేయడం వలన చాలా విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. విజన్ 2020 తో జరిగిన హైదరాబాద్ అభివృద్ధి అందరికీ తెలిసినదే అని తెలిపారు. ఆయన విజన్ 2047 తో ఇపుడు మన రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి అక్కడ ఉన్న వారికి తినిపించారు. ఈ సమావేశంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ జోన్-4 భూపాల్ రెడ్డి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి అనుపమ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి రామాంజనేయులు, కార్పొరేటర్లు పద్మలత రెడ్డి ,పరమేశ్వర్, కాలనీ వాసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పీజీ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం.. పరీక్షల పూర్తి షెడ్యూల్..




**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 20 :** దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నీట్ పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సుల్లో ప్రవేశాలకు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఎండీ, ఎంఎస్, పీజీ డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 7, 2025వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. నీట్ పీజీ పరీక్షను జూన్ 15వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో ఉదయం, మధ్యాహ్నం ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. మొదటి షిఫ్ట్ ఉదయం 9 నుంచి 12.30 గంటల వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 3.30 నుంచి 7 గంటల వరకు ఉంటుంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)-పీజీ 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీబీఎస్ డిగ్రీ లేదా ప్రొవిజనల్ ఎంబీబీఎస్ కోర్సులో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో మే 7, 2025వ తేదీ రాత్రి 11.55 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీలు ఇవే.. :**

- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 07, 2025
- దరఖాస్తు సవరణ తేదీలు : మే 9 నుంచి 13 వరకు
- సిటీ ఇంటిమేషన్ వివరాలు విడుదల తేదీ: జూన్ 2
- అడ్మిట్ కార్డులు విడుదల : జూన్ 11, 2025
- నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ : జూన్ 15, 2025
- ఫలితాల వెల్లడి తేదీ : జులై 15, 2025

## హెూళీ రోసరీ ఇంగ్లీష్ మీడియం గుర్తింపు రద్దు చేయాలి

### - డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్



**పెన్ పవర్ కడప ఏప్రిల్ 20 :** హెూళీ రోసరీ ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో 8వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పై పాక్షవికంగా చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి ఏదైనా తప్పు చేసి ఉంటే వారి తల్లిదండ్రులను పిలిపించి చెప్పాలని విచక్షణారహిత్యంగా విద్యార్థి వీపుపై కొరడా జులుం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఫ్యాన్ విరిగితే ఆ ఖర్చు తల్లిదండ్రు లతో మాట్లాడి రాబట్టు కోవాలని, అది చేయ కుండా విద్యార్థిని చితకబాదడం సబబా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బద్వేలు పట్టణంలో ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతా ఉన్నాయి నిన్నటి దినమున పోరుమామిళ్ల పట్టణంలో కూడా పునరావృతం అయిందంటే జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు అనడానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు తక్షణమే డీఈఓ, ఆర్ జె డి గారు ఈ ఘటనపై విచారణ జరపాలని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, సాయి, బద్వేల్ డివిజన్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగ మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 20 :** ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్ర నాయకులు,పట్టన నాయకులు తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు కలిసి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడిలో నారా చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చన, పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ హాస్పటల్ లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తదుపరి అనంతరం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. తదుపరి తెలుగు దేశం పార్టీ ఆఫీసు దగ్గర, కదిరి గేట్ దగ్గర, ప్రభుత్వ హాస్పటల్ దగ్గర గల అన్నక్యాటిన్ దగ్గర స్థానిక ప్రజలకు అన్నదానం చేయడం పెద్ద ఎత్తున జరిపించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కమతం కాటమయ్య, పని కుమార్ సంధ రాఘవ పరిసే సుధాకర్, మహేష్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప దార్శనికుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల సేవే ఆయనకు పరమాధిక్యమని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చే విధానాలే వారి లక్ష్యమని అన్నారు. వారి అనుభవం, విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు ఆయన కట్టుబడి ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ముక్తకంఠముతో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు జింక రామాంజనేయులు, మద్దిలేటి, కొత్తపేట ఆది ,నాగురు హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్ ,జింకల రాజన్న, మారుతి స్వామి, బొట్టు కృష్ణ, సాయి కృష్ణ తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వివేకానంద స్కూల్ గుర్తింపు రద్దు?

### పిల్లలను మరొక పాఠశాలలో?




**కమలాపురం పెన్ పవర్ ఏప్రిల్ 20 :** కమలాపురంలోని శ్రీ వివేకానంద పాఠశాల గుర్తింపును విద్యాశాఖ అధికారులు రద్దు చేసినందున తల్లిదండ్రులు జాగ్రత్త పడి మరొక పాఠశాలలో చేర్పించుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు లు తల్లిదండ్రులకు సూచన ఇచ్చారు. శుక్రవారం కడప నగరంలోని ఏఐఎస్బి సమావేశంలో వారు మాట్లాడుతూ 10వ తరగతి ప్రశ్నా పత్రం లీకేజీ సంఘటనలో వివేకానంద స్కూల్ యాజమాన్యం కీలక పాత్ర పోషించినందున రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్జెడి పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని, కానీ పాఠశాల యాజమాన్యం మాత్రం తల్లిదండ్రులను మభ్యపెడుతూ, ఎవరు ఆందోళన చెందావొద్దని, కోర్టుకు వెళ్లి అనుమతులు తెచ్చుకుంటామని ప్రలోభాలకు గురిచేస్తూ, తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేస్తున్నట్లు అధికారులు ఆదేశాలు ఇచ్చారని, తల్లిదండ్రులు జాగ్రత్తపడి, పాఠశాల యాజమాన్యం చెప్పిన మాటలు వినకుండా తమ యొక్క పిల్లలను మరొక పాఠశాలలో చేర్పించుకునేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. వివేకానంద పాఠశాల యాజమాన్యం, అధికారులను తప్పుపడుతూ ఒక ప్రకటన చేయడం సరైంది కాదని వారు వాపోయారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు వివేకానంద పాఠశాల గుర్తింపు రద్దు చేసినప్పటికీ యాజమాన్యం మాత్రం అధికారుల యొక్క ఆదేశాలను పక్కన పెట్టి మళ్ళీ యాదవిధిగా పాఠశాల నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ గోపి పాల్గొన్నారు.

## బజ్జూరి వేణుకు మలిశెట్టి సీతారామ్ స్మారక సాహిత్య పురస్కారం





**పలమనేరు ఏప్రిల్ 20, (పెన్ పవర్) :** పలమనేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల దివంగత కెమిస్ట్రీ లెక్చరర్ మలిశెట్టి సీతారాం స్మారకార్థం ఏర్పాటు చేసిన మలిశెట్టి సీతారాం సాహిత్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం హైదరాబాదులో రవీంద్ర భారతిలో జరిగింది.ప్రముఖ కవి,కథారచయిత జుజ్జూరి వేణుకు మలిశెట్టి సీతారామ్ స్మారక సాహిత్య పురస్కారంను ప్రముఖ సినీదర్శకులు (అంకురం ఫేమ్) సి.ఉమా మహేశ్వరరావు, ఎమ్మెస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ అందించారు. అలాగే రవీంద్రభారతిలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో మూడు పుస్తకాల ఆవిష్కరణ కూడా జరిగింది. ప్రముఖ రచయితలు వాడ్రేవు చిన వీరభద్రుడు,యాకూబ్,విశ్వరుషి వాసిలి వసంత కుమార్,కె.పి అశోక్ కుమార్,వి.రాజా రాం మోహన్ రావు, దర్శకులు ఉమా మహేశ్వరరావు,కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్,ప్రముఖ జర్నలిస్ట్, సాహితీవేత్త తాడి ప్రకాష్,నందిగం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జాతీయస్థాయిలో నిర్వహించిన కథల పోటీలో బహుమతి పొందిన కథలతో 'కథా ప్రపంచం 2024' కథా సంకలనాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు , జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల 'సాక్షాత్కారం'ను వాసిలి వసంత కుమార్, పలమనేరు బాలాజీ 'లోపలేదో కదులు తున్నట్టు' కవితా సంపుటిని సినీ దర్శకులు ఉమా మహేశ్వరరావు ఆవిష్కరించారు. ఇందులో ఎమ్వీ రామిరెడ్డి,వేమూరి సత్యనారాయణ, రోహిణి వంజారి, గండికోట వారిజ, నళిని ఎర్ర, సమ్మెట ఉమాదేవి, స్కైబాబా, ఆర్టిస్ట్ అన్వర్, ఆశారాజు, రవి శేఖర్ రెడ్డి, ఎమ్మెస్ నాయుడు, పాలకోడేటి సత్యనారాయణ, పి.శ్రీనివాస గౌడ్, ఎస్వీ కృష్ణ, సంహితా నాయుడు, చీకోలు సుందరయ్య, ఆర్టీసీ జి.శ్రీనివాస, గడియారం విజయ సారథి, సుజనా సుధాకర్ తదితర రచయితలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## హెూళీ రోసరీ ఇంగ్లీష్ మీడియం గుర్తింపు రద్దు చేయాలి

### - డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్





**పెన్ పవర్ కడప ఏప్రిల్ 20 :** హెూళీ రోసరీ ఇంగ్లీష్ మీడియం పాఠశా లలో 8వ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ పై పాక్షవికంగా చితకబాదిన కరస్పాండెంట్ పై కేసు నమోదు చేయాలి, ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థి ఏదైనా తప్పు చేసి ఉంటే వారి తల్లిదండ్రులను పిలిపించి చెప్పాలని విచక్షణారహిత్యంగా విద్యార్థి వీపుపై కొరడా జులుం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఫ్యాన్ విరిగితే ఆ ఖర్చు తల్లిదండ్రు లతో మాట్లాడి రాబట్టు కోవాలని, అది చేయ కుండా విద్యార్థిని చితకబాదడం సబబా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే బద్వేలు పట్టణంలో ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతా ఉన్నాయి నిన్నటి దినమున పోరుమామిళ్ల పట్టణంలో కూడా పునరావృతం అయిందంటే జిల్లాలో విద్యాశాఖ అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు అనడానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు తక్షణమే డీఈఓ, ఆర్జెడి ఈ ఘటనపై విచారణ జరపాలని విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, సాయి, బద్వేల్ డివిజన్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నాగ మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

## ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు : బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి,ఏప్రిల్ 20 :** శ్రీకాళహస్తి మండలంలోని వెంకటాపురంలో శనివారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. పంచాయతీలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## 80 లక్షలతో మున్సిపల్ టీచర్స్ కోఅధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి



**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 20 :** 80 లక్షల టర్నోవర్తో మున్సిపల్ టీచర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పనిచేస్తుందని ఆ సంఘం అధ్యక్షులు సానే రవీంద్రారెడ్డి, కార్యదర్శి రామకృష్ణ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ సర్వ సభ్య సమావేశమును నిర్వహించడం జరిగిందని, 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సమావేశంలో వారి విషయాలను కూడా చర్చించడం జరిగిందని తెలిపారు. ఆనాడు 500 రూపాయల రుణ సౌకర్యముతో మొదలై నేడు మూడు లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తూ మున్సిపాలి టీచర్స్‌కు 50 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ సంఘం అభివృద్ధికి అందరూ పాటుపడాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులందరికీ బ్యాగులను బహుమతిగా అందజేశారు. తదుపరి ఇంత ఇంతవరకు సంఘానికి అకౌంటెంట్గా పని చేసిన పార్థసారథి ను సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, అమానుల్లా, రాంప్రసాద్, అంజి నాయక్, సాయి గణేష్, హెడ్మాస్టర్లు రాంప్రసాద్, లక్ష్మి నారాయణ రెడ్డి తదితర మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ : జిల్లా కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ ఏప్రిల్ 20 :** ఏప్రిల్ 21 న సోమవారం పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలమనేరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల కొరకు ప్రత్యేకంగా ఏప్రిల్ 21న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మారణ హెూమం.... తక్షణమే ఆపండి : గుర్రాల గోపాల్







**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ కడప ఏప్రిల్ 20 :** దండకారణ్యంలో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలపై చేస్తున్న మారణ హెూమాన్ని ఆపివేయాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని గుర్రాల గోపాల్ అధ్యక్షతన కడప నగరం నందు 20-04 -2025న ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్ నందు కడప జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సుకు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించిన ఇఫ్టూ ప్రసాద్ మాట్లాడుతూ దండకారణ్యము ఈ దేశ జనుల సహజ వారసత్వ సంపదని చెప్తూ, ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో అంతమొందించి, బహుళ జాతి సంస్థల కార్పొరేట్ ప్రక్రియను వేగవంతము చేసి విలువైన ఖనిజ సంపదలను దోచిపెట్టి ఆదివాసులను 1,54,000 చదరపు కిలోమీటర్లు భూభాగంలో నిర్వాసితులను చేసే అమానుషకృత్యమని తెలియజేశారు. గ్లోబలైజేషన్ కు తెర తీసినప్పుడే హిందుత్వవాదం బలపడిందని, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో సహజ వనరులైన ఖనిజాలు, అటవీ సంపదను నిరంతరాయంగా దోపిడీని కొనసాగించే బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల పరిరక్షణకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య భారతంలోని దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆపరేషన్ కగార్ ను చేపట్టాయన్నారు. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించ వలసిన బాధ్యత భారత దేశ ప్రజలందరిపైన ఉందన్నారు. మావోయిస్టుల లక్ష్యాలతో ఏకీభావం ఉన్నవారైనా, లేని వారైనా ప్రజాస్వామ్యవాదులుగా భవిష్యత్తు తరాలకు చెందాల్సిన సహజ వనరులైన అటవీ సంపదలను, పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన



ఆదివాసీ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక,ముస్లిం మైనార్టీ వ్యతిరేక మతతత్వ విధానాలను తూర్పారబట్టారు. సమాజంలో వివిధ మత సమూహాల మధ్య సహజీవనాన్ని, సామరస్యతను భగ్నం చేయటానికి రాజకీయ రాముని సృష్టించి మైనారిటీ ముస్లింల నుండి 73% గా ఉన్న హిందువులకు ప్రమాదం ఉందని ఆర్ఎస్ఎస్ అను నిత్యము ప్రచారంచేస్తూ, సామాన్య ప్రజల జీవితాలను అభద్రతకు గురి చేస్తూ, అధికారాన్ని కాపాడుకుంటూ, బహుళ జాతి సంస్థలైన అంబానీ, ఆదానీ, ఎస్సార్, వేదాంత లాంటి కంపెనీలకు అక్రమంగా లబ్ధి చేకూరుస్తుందన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసుల ఊచకోతను మనందరం వ్యతిరేకించాలన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అటవీ ప్రాంతాలలో ఆదివాసీల నివాస ప్రాంతాలను తొలగిస్తూ, ఆరు వరుసల రహదారులను నిర్మించడం ప్రభుత్వము కార్పొరేట్ల ఖనిజ తవ్వకానికీ, రవాణాకు మాత్రమేనని తెలియజేశారు. ఆదివాసీలను తమ గ్రామాల నుండి తొలగించి వారి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక జీవితాన్ని చిన్నాభిన్నం చేసి వారిని పరాయికరణకు గురిచేస్తుందని తెలిపారు. 1980 నాటి ఇంద్రవెల్లి హత్యాకాండకు కొనసాగింపే ఆపరేషన్ కగార్ అని చెప్పారు. ఈ ఆదివాసి వ్యతిరేక పర్యావరణ విఘాత కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సదస్సు ఈ కింది తీర్మానాన్ని ఆమోదించింది." దండకారణ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి. ఆర్టికల్ 244, 244 ప్రకారం ఆదివాసి గ్రామసభల తీర్మానాల ద్వారా మాత్రమే అభివృద్ధి పనులు చేపట్టాలి. శాంతి చర్చలను మధ్యవర్తుల సహకారంతో వెంటనే ప్రారంభించి కాల్పుల విరమణ పాటించాలి. దండకారణ్యంలో మావోయిస్టుల పేరుతో చేస్తున్న హత్యాకాండను తక్షణమే ఆపాలి. ఆదివాసుల హక్కులను ప్రకృతి సహజ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం ఆదివాసుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న మారణహెూమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం." ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీమలపెంట వెంకటేశ్వర్లు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ద్రాక్షం శ్రీనివాసులు, ఎన్ ఆర్ సి, సి ఏ జాయింట్ ఆక్షన్ కన్వీనర్ బాబు బాయ్ గారు మరియు పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని సదస్సును జయప్రదం చేశారు.

# మారణ హోమం.... తక్షణమే ఆపండి.. : గుర్రాల గోపాల్....









**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ కడప ఏప్రిల్ 20 :** దండకారణ్యంలో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో ఆదివాసీలపై చేస్తున్న మారణ హోమాన్ని ఆపివేయాలని ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని గుర్రాల గోపాల్ అధ్యక్షతన కడప నగరం నందు 20-04 -2025న ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భవన్ నందు కడప జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సుకు ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించిన ఇఫ్టూ ప్రసాద్ మాట్లాడుతూ దండకారణ్యము ఈ దేశ జనుల సహజ వారసత్వ సంపదని చెప్తూ, ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో అంతమొందించి, బహుళ జాతి సంస్థల కార్పోరేట్ ప్రక్రియను వేగవంతము చేసి విలువైన ఖనిజ సంపదలను దోచిపెట్టి ఆదివాసులను 1,54,000 చదరపు కిలోమీటర్ల భూభాగంలో నిర్వాసితులను చేసే అమానుషకృత్యమని తెలియజేశారు. గ్లోబలైజేషన్ కు తెర తీసినప్పుడే హిందుత్వవాదం బలపడిందని, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో సహజ వనరులైన ఖనిజాలు, అటవీ సంపదను నిరంతరాయంగా దోపిడీని కొనసాగించే బహుళ జాతి కంపెనీల ప్రయోజనాల పరిరక్షణకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య భారతంలోని దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆపరేషన్ కగార్ ను చేపట్టాయన్నారు. ఆపరేషన్ కగార్ ను వ్యతిరేకించ వలసిన బాధ్యత భారత దేశ ప్రజలందరిపైన ఉందన్నారు. మావోయిస్టుల లక్ష్యాలతో ఏకీభావం ఉన్నవారైనా, లేని వారైనా ప్రజాస్వామ్యవాదులుగా భవిష్యత్తు తరాలకు చెందాల్సిన సహజ వనరులైన అటవీ సంపదలను, పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం చేపట్టిన ఆదివాసీ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక,ముస్లిం మైనార్టీ వ్యతిరేక మతతత్వ విధానాలను తూర్పారబట్టారు. సమాజంలో వివిధ మత సమూహాల మధ్య సహజీవనాన్ని, సామరస్యతను భగ్నం చేయటానికి రాజకీయ రాముని సృష్టించి మైనారిటీ ముస్లింల నుండి 73% గా ఉన్న హిందువులకు ప్రమాదం ఉందని ఆర్ఎస్ఎస్ అను నిత్యము ప్రచారంచేస్తూ, సామాన్య ప్రజల జీవితాలను అభద్రతకు గురి చేస్తూ, అధికారాన్ని కాపాడుకుంటూ, బహుళ జాతి సంస్థలైన అంబానీ, ఆదానీ, ఎస్సార్, వేదాంత లాంటి కంపెనీలకు అక్రమంగా లబ్ధి చేకూరుస్తుందన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో ఆదివాసుల ఊచకోతను మనందరం వ్యతిరేకించాలన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అటవీ ప్రాంతాలలో ఆదివాసీల నివాస ప్రాంతాలను తొలగిస్తూ, ఆరు వరుసల రహదారులను నిర్మించడం ప్రభుత్వము కార్పొరేట్ల ఖనిజ తవ్వకానికీ, రవాణాకు మాత్రమేనని తెలియజేశారు. ఆదివాసీలను తమ గ్రామాల నుండి తొలగించి వారి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక జీవితాన్ని చిన్నాభిన్నం చేసి వారిని పరాయికరణకు గురిచేస్తుందని తెలిపారు. 1980 నాటి ఇంద్రవెల్లి హత్యాకాండకు కొనసాగింపే ఆపరేషన్ కగార్ అని చెప్పారు. ఈ ఆదివాసి వ్యతిరేక పర్యావరణ విఘాత కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ శాంతి చర్చలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సదస్సు ఈ కింది తీర్మానాన్ని ఆమోదించింది. " దండకారణ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి. ఆర్టికల్ 244, 244%ూ% ప్రకారం ఆదివాసి గ్రామసభల తీర్మానాల ద్వారా మాత్రమే అభివృద్ధి పనులు చేపట్టాలి. శాంతి చర్చలను మధ్యవర్తుల సహకారంతో వెంటనే ప్రారంభించి కాల్పుల విరమణ పాటించాలి. దండకారణ్యంలో మావోయిస్టుల పేరుతో చేస్తున్న హత్యాకాండను తక్షణమే ఆపాలి. ఆదివాసుల హక్కులను ప్రకృతి సహజ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం ఆదివాసుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న మారణహోమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం." ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీమలపెంట వెంకటేశ్వర్లు, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ద్రాక్షం శ్రీనివాసులు, ఎన్ ఆర్ సి, సి ఏ జాయింట్ ఆక్షన్ కన్వీనర్ బాబు బాయ్ గారు మరియు పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని సదస్సును జయప్రదం చేశారు.

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని అభినందించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు









**బనగానపల్లె పెన్ పవర్ ఏప్రిల్ 20 :** మాదిగలకు ఇళ్ల పట్టాలు కేటాయించాలని మంత్రిని కోరిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణ అమలుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. ఎస్సీ వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకు వచ్చిన నేపథ్యంలో నేడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో కొలిమిగుండ్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ ఆకాంక్షను నెరవేర్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు, ఎస్సీ వర్గీకరణ అమలు కమిటీలో మెంబర్ గా ఉన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ధన్యవాదాలు తెలపడం జరిగింది.. దీర్ఘకాలంగా తాము చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయవంతమైన నేపథ్యంలో మంత్రిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించడం జరిగింది..ఈ ధన్యవాదముల కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ నేత శివ నారాయణ మాదిగ, కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అంజి మాదిగ, కొలిమిగుండ్ల తెలుగు యువత అధ్యక్షుడు మంద విజయ తదితరులు పాల్గొన్నారు. మాదిగలకు ఇళ్ల పట్టాలు కేటాయించాలని మంత్రిని కోరిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కొలిమగుండ్ల మండలంలో వెనుకబడిన మాదిగలకు ఇళ్ల పట్టాల కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తీసుకురావడం జరిగింది. దీనిపై స్పందించిన మంత్రి ప్రభుత్వ పాలసీ ప్రకారం చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని వారికి తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 20 :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు, ప్రసాదించాలని శ్రీకాళహస్తీశ్వరుని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## విచ్చలవిడిగా ఇసుక దోపిడీ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 20 :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎదోచ్ఛగా సాగుతున్న ఇసుక మాఫియా శ్రీకాళహస్తి మండలం ఎమ్మార్వో మరియు ఏర్పేడు మండలం ఎమ్మార్వో ఒకరికి ఒకరు వంతులు వేసుకుంటూ ఇసుక మాఫియా కి అండగా నిలుస్తూ ఉన్నారు. ఏర్పేడు పోలీసు వారు మరియు శ్రీకాళహస్తి మండలం పోలీస్ వారు నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజా ప్రతినిధుల కను సన్నల్లో పనిచేస్తున్న అధికారులు.

## యుటియఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ : యుటిఎఫ్ కడప జిల్లా శాఖ

**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ కడప ఏప్రిల్ 20 :** యుటియఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు తెలిపారు. ఆదివారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతమే బాధ్యతగా, పాఠశాలల పరిరక్షణ పరమావధిగా, బడుగు, బలహీన వర్గాలకు బాసటగా, నాణ్యమైన విద్యను బోధించుటకు అవసరమైన నవతరం ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా డీయస్సి బోధనలో ఉభయ రాష్ట్రాలలో ఉద్దండులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే ఉచిత డిఎస్సి కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్థిక అడ్డంకులు అధిగమించి, ఉపాధ్యాయ ఉద్యోగమే ఊపిరిగా తలచిన అభ్యర్థులకు అండగా వారి కలలను సాకారం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటియఫ్ నిర్వహిస్తున్న ఉచిత డిఎస్సీ కోచింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఉపాధ్యాయ కలను సాకారం చేసుకోవాలనుకునే అభ్యర్థులకు ఇది ఒక సువర్ణ అవకాశమని వారు పేర్కొన్నారు. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమిస్తూనే ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడానికి తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు గా అంకితభావం కలిగిన అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందులను అధిగమించి నాణ్యమైన విద్యను బోధించడానికి అవసరమైన ఉపాధ్యాయులను తీర్చిదిద్దడంలో భాగంగా డీఎస్సీ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డీఎస్సీ బోధనలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం

కోవెల ప్రసాద్ రెడ్డి (ఇంగ్లీష్) సిరివెల జయశంకర్ (తెలుగు) సుబ్బారెడ్డి (గణితం) శ్రీనివాసులు (బయలాజికల్ సైన్స్) సత్యానంద రెడ్డి (ఫిజికల్ సైన్స్), మస్తాన్ (ట్రై మెథడ్స్) షేక్ శంషుద్దీన్ (సైకాలజీ) మహేష్ (జికె %డ% కరెంట్ అఫైర్స్) అనే ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే కోచింగ్ సెంటర్లో బోధించుటకు ఆసక్తి కనపరచడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ఈనెల 24వ తేదీ గురువారం,ఉదయం 9:30 నిమిషాలకు ఫ్రీ డెమో తరగతులను నిర్వహిస్తున్నట్లు ఈ తరగతులకు కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ లోపు కె.నరసింహ రావు : 9440384701 గాజులపల్లి గోపీనాథ్ : 9885125056 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ కాగలరని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఏజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ జిల్లా సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభం




**పెన్ పవర్ ఏప్రిల్ 20 కడప :** ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఆర్థిక రుణాలు సైట్ ఆన్ లైన్ ప్రారంభమైనది. నేటి నుంచి మే నెల 10 వ తేది వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు.

**అర్హతలు :**

1) లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి., కుల ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి.

2) లబ్ధిదారుడు ఆంధ్రప్రదేశ్ కు చెంది ఉండాలి.

3) లబ్ధిదారుల వయోపరిమితి 21 నుంచి 50 ఏళ్లు.

4) లబ్ధిదారుడు దారిద్ర్యరేఖకు దిగువన (బిపిఎల్) కేటగిరీ కింద ఉండాలి.

5) స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.

6) లబ్ధిదారునికి జనరిక్ ఫార్మసీ పథకాలకు డి.ఫార్మసీ/ బి.ఫార్మసీ/ ఎం.ఫార్మసీ ఉండాలి.

**కావాల్సిన పత్రాలు :**

1. ఆధార్ కార్డు ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్.
2. రేషన్ కార్డు
3. కులం మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రం
4. రవాణాకు సంబంధించి అయితే డ్రైవింగ్ లైసెన్స్...

## దర్శన టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయంలోనే రావాలి



**తిరుమల పెన్ పవర్ ఏప్రిల్ 20 :** సర్వ దర్శన క్యూలైన్లలను పరిశీలించిన అదనపు ఈవో శ్రీవారి దర్శన టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయంలోనే దర్శన క్యూలైన్లలోకి ప్రవేశించాలని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి కోరారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో ఆదివారం రాత్రి ఆయన సర్వ దర్శన క్యూలైన్లను పరిశీలించారు. టీబీసీ, ఏటీసీ వద్ద క్యూలైన్లలో భక్తులకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. క్యూలైన్లలోని భక్తులకు సౌకర్యవంతంగా అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ప్రారంభించిన మొబైల్ ఫుడ్ వెహికల్స్ ను ఆయన పరిశీలించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్న ప్రసాదాలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ లో టీటీడీ కల్పించే సౌకర్యాలపై భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవులు,వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని చెప్పారు. నూతనంగా ప్రారంభించిన మొబైల్ ఫుడ్ వెహికల్స్ ద్వారా భక్తులకు నిరంతరాయంగా అన్న ప్రసాదాలు అందిస్తున్నామని తెలిపారు. సర్వ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం, స్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు కలిగిన భక్తులకు ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో దర్శనాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, వీజీవో శ్రీ సురేంద్ర, క్యాటరింగ్ అధికారి శ్రీ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికే కాదు దేశానికే వరం

- చంద్రబాబు విజన్ ఎంతో గొప్పది - టిడిపి సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్



**నారాయణవనం/పెన్ పవర్/ఏప్రిల్ 20 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికే కాదు దేశానికే వరమని, చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని మండల టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్ కొనియాడారు. ప్రియతమ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు నారాయణవనం మండల కేంద్రంలో ఆదివారం టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ఎన్ భాస్కరన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భాస్కరన్ మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని, 2047లో విషన్ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి విజయాలు ను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందరికీ పంచి పెట్టారు. అభివృద్ధి శ్వాసగా జీవించే నాయకుడు చంద్రబాబు జన్మదిన పురస్కరించుకుని అభివృద్ధిలో భాగంగా మండలంలోని వివిధ పనులు చేసిన 75 మంది నాయకులను కార్యకర్తలను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కార్యకర్తలు నాయకులు నినాదాలు చేసి భగవంతుని ప్రార్థించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 19 పంచాయతీల టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

